# పాఠశాల నాయకత్వ వికేంద్రీకరణ - ఆవశ్యకత

## (Need of Decentralised School Leadership)


**రచయిత**

మల్లాడి శ్రీనగేష్

మేనేజర్ –ఎడ్యుకేషన్-సౌత్ ఇండియా,

సేవ్ ద చిల్డ్రన్, హైదరాబాద్.



**ఎడిటింగ్**

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.



స్కూల్ లీడర్షిప్ అకాడమీ

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ,

హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,

ఎన్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA),

న్యూఢిల్లీ.

**పరిచయం**


భారతదేశం విభిన్న సంస్కృతి మరియు వివిధ రకాల వాతావరణ పరిస్థితులతో కూడిన ప్రదేశం. అనగా ప్రకృతి విపత్తులు, మానవ సంబంధంగా ఏర్పడే సమస్యలు, పిల్లలకు ప్రతి దినం ఎదుర్కొనే సమస్యలు ఒకవైపు ఉండగా, పాఠశాలల్లో బహుళ తరగతుల బోధన, వివిధ స్థాయిల్లో వున్న పిల్లలకు సమాన విద్యనందించడం వంటివి పాఠశాలలకు ప్రత్యేకమైన సవాళ్లు. వీటి కోసం నాయకత్వ వికేంద్రీకరణ ప్రక్రియలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ బాధ్యతలను అనగా అకడమిక్ పరంగా తన తోటి బృందంతో చర్చించి వివిధ కోణాల్లో విద్యార్థులకు సబ్జెక్టు పరంగా లేదా వివిధ అంశాల్లో విద్యార్థుల వెనుకబాటుతనాన్ని గుర్తించి తన తోటి ఉపాధ్యాయుల నైపుణ్యాలు లేదా నేర్పరితనంతో ఆయా విద్యార్థులకు భరోసా కలిగించవచ్చు. అంతేకాక నివృత్తి కాని సమస్యలు అనగా బడికి సరిగా రాని విద్యార్థుల విషయంలో లేదా పూర్తిగా బడి మానేసిన విద్యార్థుల విషయంలో వారిని తిరిగి పాఠశాలకు తీసుకువచ్చేలా లేదా నియమం తప్పక బడికి వచ్చేలా చేయడానికి ప్రధాన బాధ్యత తలిదండ్రులకు మరియు పాఠశాల యాజమాన్యాలకు అప్పగించాలి. అంతేకాక, బడి బయట వున్న బాలలను బడిలో చేర్చిన తర్వాత వారి వయసు మరియు తరగతి వారీ సామర్థ్యాలను సాధించేలా చేయడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం తగిన వ్యూహాలను రచించాలి. తద్వారా పాఠశాల ప్రగతి పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి.

సాధారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చాలా సమయం అకడమిక్ విషయాల కన్నా ఎక్కువ అడ్మినిస్ట్రేటివ్ విధులతో పూర్తిగా నిమగ్నం కావడం మనం గమనిస్తాం. రోజు వారీ హాజరు,మధ్యాహ్న భోజన విషయాలు,మండల మరియు జిల్లా అధికారులకు పంపించాల్సిన రిపోర్టులు, సమాచారం వంటి విషయాలతో ఎక్కువ సమయంపోతుంది. రోజువారీ టైంటేబుల్ ఉన్నప్పటికీ మరియు పాఠ్యప్రణాళిక అమలుకు అంతరాయం ఏర్పడడం సర్వసాధారణమైపోయింది. పాఠశాల స్థాయి అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది లేకపోవడం వలన పాఠశాల యాజమాన్యం యొక్క సమయం సన్నగిల్లుతుంది. అంతేకాక ప్రత్యేకంగా ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రధానోపాధ్యాయుల పదవులు (Dedicated Head Masters) భర్తీ చేయకపోవడం, ఉపాధ్యాయులే –ప్రధానోపాధ్యాయుల పాత్రను కూడా పోషించడం వలన అదనపు బాధ్యతలతో నిమగ్నం కావడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ బృందాలు ఈ జాగ్రత్తలు తప్పక పాటించాల్సి వుంటుంది ఏమనగా:

- అదనంగా వచ్చిన నాన్-అకడమిక్ బాధ్యతలను నిర్వహించడానికి ఒక ప్రత్యేక సమయాన్ని కేటాయించుకోవాలి మరియు అందరు ఒకరికొకరు సాయపడుతూ కృషి చేయాలి.

- పిల్లల సమయాన్ని అడ్మినిస్ట్రేటివ్ కార్యక్రమాలకు కేటాయించడం బాలల విద్యాహక్కుకు విఘాతం. అందుకు అధికారులకు విషయాన్ని సున్నితంగా అందరూ కలసి తెలియపరచాలి.
- ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పరిస్థితి మరింత జఠిలం కనుక అకడమిక్ సమయాన్ని చాలా వ్యూహాత్మకంగా ఏర్పరచుకోవాలి. తమకు సహకరించడానికి అదనంగా ఉపాధ్యాయులను కేటాయించాలని లేదా కనీసం వాలంటీర్ నియామకం చేయాలని ప్రభుత్వాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ సిఫారసుతో దరఖాస్తు చేయాలి
- బహుళ తరగతి మరియు బహుళ భాషల బోధనలో ప్రత్యేక వ్యూహాలు అనగా ప్రాజెక్ట్ పనులను ప్రోత్సహించడం, తోటి విద్యార్థులతో కలసి చదవడం (Peer Learning/ Education) ప్రోత్సహించడం, వివిధ తరగతులకు వివిధ కార్యక్రమాల ద్వారా పిల్లలు అభ్యసనలో నిమగ్నమయ్యేలా వ్యూహాన్ని అవలంభించాలి.

## 2.0 కరదీపిక (మాడ్యూల్) లక్ష్యాలు




- ప్రధానోపాధ్యాయుల పాత్రలో అకడమిక్ పరంగా పాఠశాల అభివృద్ధిలో బాధ్యతల వికేంద్రీకరణ ఎలా ఉండాలని అవగాహన చేసుకుంటారు.
- పాఠశాల ఉపాధ్యాయులందరూ ఒక జట్టుగా పాఠశాల నిర్వహణలో వారి పాత్రల ప్రాధాన్యం గురించి తెలుసుకుంటారు.
- పాఠశాల, పంచాయతీ, పాఠశాల యాజమాన్య కమిటీ పాత్రను బలోపేతం చేయడం వల్ల పాఠశాలకు లభ్యమయ్యే లాభాల గురించి అవగాహన– అందుకు ఎలా కృషి చేయాలో తెలుసుకుంటారు.

## 2. పాఠశాల నాయకత్వంలో భాగస్వామ్యాల ఆవశ్యకత

పాఠశాల నాయకత్వంలో నాయకత్వ వికేంద్రీకరణ అనేది చాలా ప్రధానమైనది. ఇది పాఠశాల నిర్వహణలో అనగా పరిపాలన, కరికులం వాటి పరిష్ట అమలు మరియు తరగతివారీ విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల సాధింపు వంటి విషయాలు ప్రధాన భూమికలుగా పాఠశాల యాజమాన్యం గుర్తించాలనేది ఈ అంశం యొక్క ముఖ్యమైన ప్రధానాంశము. పాఠశాల యాజమాన్యం అనగా పాఠశాల ఉపాధ్యాయులు మాత్రమే కాదు –పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అనగా పిల్లల తలిదండ్రులు మరియు పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకొనే ప్రతి ఒక్కరి సౌజన్యం – భాగస్వామ్యం తప్పనిసరియని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్తించి సమన్వయానికి తప్పక కృషి చేయాలి –అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ముందుకు సాగాలి.

**పాఠశాల యాజమాన్యం** మరియు అభివృద్ధి అనే అంశాలపై ఎన్.సి.ఎస్.ఎల్. (NCSL-NIEPA) వారు నిర్దేశించిన కరికులంలో అనగా పాఠశాల యాజమాన్య నాయకత్వం అనే ప్రధాన భూమికలో ఆరు ప్రధాన అంశాలపై కేంద్రీకరించి వివరణాత్మక మాడ్యూలును పొందుపరిచారు. ఎన్.సి.ఎస్.ఎల్. వారు ప్రచురించిన స్కూల్ లీడర్షిప్ (పాఠశాల నాయకత్వం) మాడ్యూల్లో నిర్దేశించిన 6 ముఖ్య సూత్రాలలో లీడింగ్ పార్టనర్షిప్ (Leading Partnerships)లో భాగంగా కొన్ని ప్రధాన విషయాలను ఈ క్రింద వివరంగా చర్చించబడ్డాయి.

పాఠశాల వాతారణాన్ని ప్రభావితం చేయడానికి భాగస్వామ్యాలను పెంపొందించడం మరియు బలపరచడం అనే విషయాలు చాలా ప్రధానమైనవి. అర్థవంతమైన మరియు సమర్ధవంతమైన సంబంధాలను ఏర్పరచడానికి, బలోపేతం చేయడానికి అనగా పాఠశాలకు–తలిదండ్రులకు, సమాజానికి (కమ్యూనిటీకి), విద్యాశాఖకు చెందిన అధికారులకు మరియు పాఠశాల ప్రాంతవాసులకు ఎప్పటికీ సుస్థిరమైన సంబంధాలుండాలి. అనగా పాఠశాల పిల్లలకు నాణ్యమైన విద్యనందించడంలో పాఠశాలలో మరియు వెలుపల అందరి మధ్య సత్సంబంధాలను కలిగి వుండడం పాఠశాల ప్రగతికి ఒక చక్కటి నిదర్శనం. ఇటువంటి భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి ప్రతి పాఠశాల యజమాన్యము తప్పక కొన్ని సూత్రాలను తప్పక పాటించాల్సి ఉంటుంద. అవి ఏమనగా:

- భాగస్యామ్యాలను పెంపొందించడం
- వినూత్న ప్రక్రియలను అన్వేషించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేలా కృషి చేయడం
- ఉపాధ్యాయుడు తనకు తాను వృత్తిని ర్వహణలో శాస్త్రీయ విధానాలను అలవరచుకోవడం
- సమర్ధవంతమైన బృందాలను తయారు చేయడం, వారిని ముందుండి నడిపించడం.
- బోధనా మరియు అభ్యసనా ప్రక్రియలను మార్పు చేయడం వంటి విషయాలను చాలా వివరంగా ప్రస్తావించారు.

ఈ అంశాలు చాలా ప్రధానమైనవి మరియు ఒకదానికొకటి ఆధారపడి వున్నాయి. వీటిని అన్నింటిని సమన్వయం చేసుకుంటూ పాఠశాల పరిణామ క్రమంలో పాఠశాలను ప్రభావితం చేయడంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర చాలా ప్రధానమైనది. అనగా పాఠశాల ఒక అభ్యసనా కేంద్రంగా తీర్చిదిద్దడానికి వసతులే కాకుండా నాణ్యమైన విద్యనందించడానికి మరియు పిల్లలకు స్నేహపూరిత వాతావరణాన్ని ఏర్పరచడానికి ఉపాధ్యాయులు అందరూ కలసి ఒక వ్యూహాన్ని ఏర్పరచాలి.

**కొన్ని వ్యూహాలు:**

- అందరూ భాగస్వాములవుతూ ఒక్కొక్కరూ ఒక్కొక్క ప్రధాన బాధ్యతను నిర్వహిస్తూ పాఠశాల ప్రధానోద్దేశ్యాన్ని సఫలీకృతం చేయడానికి కలసి కృషి చేయాలి.
- పిల్లల భద్రత, అభ్యసన మరియు సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి పిల్లలందరూ విద్యాహక్కు నిర్వచించిన ప్రకారం అందరికి నాణ్యమైన విద్య అనగా వివక్ష లేకుండా సమ్మిళిత ధోరణిలో అనగా కుల, మత, వర్గ, లింగ, ప్రాంతీయ, భాష ఎటువంటి తరతమ బేధాలు లేకుండా బడిలో చేరిన పిల్లలందరూ నాణ్యమైన విద్యతో పాటు స్నేహపూరిత వాతావరణంలో పిల్లలు సంచరించడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం పాఠశాల యజమాన్యం యొక్క ప్రధాన బాధ్యత.
- వివిధ సంస్కృతి, వర్గ, కుల, మత, లింగ, భాష వంటి వివక్ష లేకుండా పాఠశాలకు వివిధ నేపథ్యాల నుండి వచ్చే విద్యార్థులకు తరగతి వారీ సామర్థ్యాలను సాధించడానికి, అందుకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఉపాధ్యాయులు తగిన వ్యూహాలను రచించి అమలు చేయాలి.
- పాఠశాల అభివృద్ధిలో పిల్లల భాగస్వామ్యాన్ని తప్పక ప్రోత్సహించాలి. స్కూల్ క్యాబినెట్లు (బాలల గ్రూపులు) ఏర్పరచి వారిని నాయకులుగా తీర్చిదిద్ది పాఠశాల ప్రగతిలో అభ్యసన, భద్రత, బాలల రక్షణ, ఆరోగ్యం, పాఠశాల పరిశుభ్రత, తోటి మిత్రులకు సహకరించడం (పీర్ సహాయం) ద్వారా పాఠశాల అభివృద్ధిలో వికేంద్రీకరణకు విశిష్ట స్థానాన్ని కల్పించాలి.

పాఠశాల ప్రగతిలో భాగస్వామ్యం అనేది ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఎందుకనగా పాఠశాల లోపల మరియు వెలుపల వున్న వ్యక్తులు, విభాగాలు మరియు వ్యవస్థలతో ఫలప్రదమైన భాగస్వామ్యం అనగా పాఠశాల అభివృద్ధికి వారి సలహాలు, సహకారం మరియు వారి భాగస్వామ్య ప్రోత్సాహం వంటి విషయాలు చాలా ముఖ్యమైనవి. ఇవన్నీ సమకూరితేనే సమ్మిళిత విద్య సాధ్యమౌతుంది

అనగా పాఠశాలలు నాణ్యత వైపు పరిణామ క్రమంలో పయనించడానికి పాఠశాల మరియు పాఠశాల పరిధిలో తలిదండ్రులు మరియు గ్రామ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించాలి. వివరాల్లోకి వెళితే తలిదండ్రులతో, గ్రామ ప్రజలు,స్థానిక అధికారులు, విద్యాశాఖ అధికారులు మరియు పొరుగువారితో మెరుగైన సత్సంబంధాలు కలిగి ఉండాలి. ఈ విషయంలో పాఠశాల యాజమాన్యం తదనుగుణమైన అవకాశాలను కల్పించడం, చర్చలు మరియు అనువైన సమావేశాలను ఏర్పర్చడం వంటి ప్రయత్నాలు తప్పనిసరిగా చేయాలి.

73వ రాజ్యాంగ సవరణ వికేంద్రీకరణ ప్రకారం స్థానిక సంస్థలకు అంటే పంచాయతీ, పాఠశాల విద్యా కమిటీలు, కమ్యూనిటీ, తల్లిదండ్రులు అందరూ కలసి పాఠశాల నిర్వహణ చేయాలి. నిరంతర సమావేశాలు, పాఠశాల పరిధిలో అవసరాలు అనగా పరిసరాలు, మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యనందించడానికి కావలసిన తరగతి నిర్వహణకు కావలసిన బోధనాభ్యసన సామగ్రి, ఉపాధ్యాయ శిక్షణ, ఉపాధ్యాయులకు నిరంతర అకడమిక్ సహకారం, పాఠశాల రోజువారీ పనితీరులో మండల స్థాయి అధికారులు సహకరించడం అనేవి ప్రధానాంశాలుగా సేవ్ ద చిల్డ్రన్ మరియు న్యూపా (NUEPA) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనం (A study on quality education & de-centralised school management) ద్వారా తెలిసింది. దానితో పాటు కొన్ని కీలకమైన సిఫారసులను చేసింది.

- వికేంద్రీకరణ దిశగా నడిచే పాఠశాలలు నాణ్యమైన విద్యలో ముందంజ వేస్తాయనేది వాస్తవం. ఎందుకనగా ప్రధానోపాధ్యాయులు ఒక నాయకుడుగా ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులతో ఏర్పాటు కాబడిన పాఠశాల యాజమాన్య కమిటీలను ఒక్క తాటిపై నడిపించి తద్వారా పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయడమనేది ప్రధానాంశం. పాఠశాల దృష్టిలో ప్రతి ఒక్కరూ నాయకులే. ఎవరి బాధ్యతలను వారు నిబద్ధతతో నిర్వహించడం, ఒకరికొకరు సహకరించుకోవడం వలన విద్యార్థులు అభ్యసన-స్నేహపూరిత వాతావరణం సులభతరమౌతుంది.
- ఈ వాతావరణం ఏర్పడడానికి ఒక నిబద్ధత కలిగిన పాఠశాల నాయకుడు తప్పనిసరి. ఎందుకనగా ఉపాధ్యాయులను చైతన్యపరచడం, అభ్యసనలోనే కాక పిల్లలను క్రీడలు,వక్తృత్వం, పాటలు, చిత్రలేఖనం వంటి వివిధ అంశాలలో కూడా బాలలను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. దానితో పాటు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో పాఠశాల యాజమాన్య కమిటీలను బలోపేతం చేయడం–పూర్తి భాగస్వామ్యం తీసుకొనేలా ప్రణాళికలు తయారు చేయడం ముఖ్యమైన అంశం. దీనికి ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులను నాయకులుగా తయారుచేసి అధికార వికేంద్రీకరణతో బాధ్యతలను పంచి–వారిని ప్రోత్సహించి పిల్లల విద్య–వివిధ అంశాలలో వారిని తీర్చిదిద్దేలా ప్రయత్నించాలి. పాఠశాల స్థాయి నుండి –మండల వనరుల కేంద్రం –క్లస్టర్ కేంద్రం మరియు జిల్లా యంత్రాంగం వరకు సత్సంబంధాలు కలిగి పాఠశాల అభివృద్ధికి కావలసిన ఆర్థిక మరియు విద్యాపరమైన వనరులను సమకూర్చుకోవడం ఒక ప్రధాన భూమిక.దీనికి పాఠశాల యావత్తు నాయకులుగా వికేంద్రీకరణతో అధికార భాగస్వామ్యంతో కలసి ఒక జట్టుగా కృషి చేయాలి. అపుడు పాఠశాల అనుకున్న ఫలితాలు సాధించడం చాలా సులభం.

## 3. పాఠశాల యాజమాన్య కమిటీతో కలసి పని చేయడం

- పాఠశాల యాజమాన్య కమిటీలకు వారి బాధ్యతల గురించి చైతన్యం కలిగించడం మరియు వారు పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొనేలా ప్రణాళికలు చేయాలి. నియమం తప్పని సమావేశాలు నిర్వహించి వారి పాత్రను, వారి బాధ్యతలను ఎప్పటికప్పుడు నిర్వహించేలా మార్గదర్శనం వహించాలి.
- పాఠశాల యాజమాన్యాలకు నాణ్యతను పరిశీలించేలా తర్ఫీదు ఇవ్వాలి. వారి పూర్తి సహకారాన్ని మనఃస్ఫూర్తిగా స్వీకరించాలి.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (School Development Plan-SDP) వార్షిక ప్రణాళికలను ఒక మౌలిక వసతులే కాకుండా అకడమిక్ పరంగా మరియు పిల్లల రక్షణ విషయంలో కూడా పాఠశాలకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలి. అమలుకు పాఠశాల యాజమాన్య కమిటీ పాత్రను మరియు వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలి.
- పాఠశాల యాజమాన్యాన్ని ప్రధానంగా సమావేశాలకే పరిమితం కాకుండా,పిల్లలను బాగోగులు, హాజరు, వారి అభ్యసనం (learning) తలిదండ్రుల పాత్ర వంటి విషయాల గురించి తప్పక భాగస్వామ్యులను చేయాలి.
- అంతేకాక, ప్రతి నెలా/ లేదా రెండు నెలలకు అభ్యసనను అంచనా వేయడానికి సమావేశాన్ని ఏర్పరచి తలిదండ్రులకు పిల్లల ప్రగతి గురించి ముందుగానే తెలియపరచాలి. ఇంటి దగ్గర పిల్లలు చదువుకునేలా వర్కుబుక్కులు లేదా వర్కుషీట్లు ఏర్పాటు కూడా చేయడం ద్వారా తలిదండ్రుల పర్యవేక్షణను ప్రోత్సహించడం వీలౌతుంది.

## 4. అధికార వికేంద్రీకరణ – ఉపాధ్యాయుల పాత్ర

అధికార వికేంద్రీకరణలో పాఠశాల యాజమాన్యం అనగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ తమ బాధ్యతల నిర్వహణకు స్వయంప్రతిపత్తితో బాధ్యతల నిర్వహణకు కావలసిన నైపుణ్యాలను తప్పక మెరుగుపరచుకోవాలి. అంతేకాక సభ్యులందరూ వారి వృత్తి నిర్వహణలో మెలకువలను తెలుసుకొని పాఠశాల అభివృద్ధి, పిల్లల ప్రగతి, పాఠశాల యాజమాన్య సభ్యులు తమ బాధ్యతలను తెలుసుకొని భాగస్వామ్యం వహించేలా ప్రయత్నించాలి. నియమం తప్పని సమావేశాలు, పాఠశాల అభివృద్ధి అంటే మౌలిక సదుపాయాల కల్పనే కాక విద్యార్థుల విద్యాప్రగతిని పరిశీలించడం, ఏదైనా విద్యార్థి వెనుకబడి ఉంటే తల్లిదండ్రులతో చర్చించడం, పిల్లలను ప్రోత్సహించేలా చేయడం ద్వారా పాఠశాల యాజమాన్య కమిటీ కూడా తన అధికారాన్ని-బాధ్యతను నిర్వహించేలా చేయడం తప్పనిసరి.


పాఠశాల పురోగతి మరియు ప్రగతి ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందనేది వాస్తవం. ఉపాధ్యాయుల అంకితభావం, వారి శ్రమ, అలవరచుకున్న ఆచరణలు, తరగతి నిర్వహణలో అనుసరించాల్సిన వ్యూహాలు, బోధనా సరళిలో వస్తున్న కొత్త సరళులు అన్నిటినీ ఆకట్టుకొని స్థానికతను జోడించి విద్యా వ్యూహాలను అమలుపరచాలి. స్వయంగా కూడా వృత్తికి కావలసిన నైపుణ్యాలను అలవరచుకోవాలి. నిరంతరం వృత్తిలో కొత్తదనాన్ని సంతరించుకుంటూ ఒక కొంగ్రొత్త ఒరవడికి నాంది పలకాలి. అందుకు పాఠశాల యాజమాన్యం కొన్ని బాధ్యతలను తప్పక నిర్వర్తించాలి.

- ఉపాధ్యాయులకు అవసరాలకు తగిన వనరులు మరియు వసతులు కూడా సమకూర్చాలి. అందుకు విద్యాశాఖాధికారులకు సిఫారసు చెయ్యాలి.
- ఉపాధ్యాయులు ఒక జట్టుగా ఒకరి సలహాలు మరొకరు పంచుకుంటూ స్నేహపూరిత తరగతులను సమకూర్చేటట్లు తోడ్పడాలి.
- విద్యార్థుల ఆర్థిక-సాంఘిక వారి కుటుంబ నేపథ్యాలను అవగతం చేసుకొని పాఠ్యప్రణాళికలను రచించడంలో మరియు అందరి పిల్లలకు ఒకే మూస పద్ధతిలో ప్రణాళికలు ఉండకుండా చూడడంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు సహకరించాలి.

**4.1 సమ్మిళత విద్య – తగిన సమాయత్తం:**

- సమ్మిళిత విద్య అంటే దివ్యాంగ పిల్లలకే అనే నమ్మకాల నుండి వెలుపలికి రావాలి .సమ్మిళిత విద్య అంటే పాఠశాలకు వచ్చే వివిధ నేపథ్యాల నుండి వచ్చే విద్యార్థుల అవసరాలు గుర్తించి తదనుగుణమైన పాఠ్యాంశాలు బోధించే ఉపకరణాలు మరియు వ్యూహాలను రచించి, అమలుపరచాలి.
- పాఠశాల నాయకత్వ వికేంద్రీకరణలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మరియు విద్యారంగంలో పని చేసే వివిధ మండల, జిల్లా మరియు స్కూల్ కాంప్లెక్స్ సిబ్బంది ఒక జట్టుగా కృషి చేయాలి అనగా ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ పరమైన శిక్షణ మరియు నైపుణ్యాలను డైట్ లేదా మండల విద్యాకేంద్రం, స్కూల్ కాంప్లెక్స్ ఒక ప్రణాళికతో ముందుకు వచ్చి ఉపాధ్యాయుల అవసరాలకనుగుణమైన శిక్షణలు చేపట్టడానికి కృషి చేయాలి. ఆన్-జాబ్ సపోర్ట్ వ్యూహాలను సిద్ధపరచాలి. వివిధ నేపథ్యాల నుండి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలకు సమాన విద్య అందించడానికి వివిధ వ్యూహాలను పాఠశాలలు రచించాలి. అందుకు స్థానిక అకడమిక్ సపోర్ట్ యంత్రాంగం స్కూల్ కాంప్లెక్స్ కనుక సబ్జెక్టు వారీ లేదా పిల్లల వ్యక్తిత్వ వికాసంలో కనపరచాల్సిన మెళుకువల గురించి ఉపాధ్యాయ బృందాలకు తగిన శిక్షణ, తర్ఫీదు మరియు మెళుకువలను అందించాలి.

- అంతేకాక, సమ్మిళిత విద్యలో వివిధ అవసరాలు గల పిల్లలకు అనువైన వసతులు, అభ్యసనా వ్యూహాలతో ఆడ, మగ, వర్గ, భాష, కుల, మతం వంటి వివక్ష లేకుండా అందరికీ నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేయాలి. విద్యార్థులు ఏ రంగంలో ఇష్టాన్ని కనబరుస్తారో ఆయా రంగాల వారిని ప్రోత్సహిస్తూ వారిని విద్య పట్ల ప్రభావితులను చేయాలి.




- అందుకు ఉపాధ్యాయులందరూ ఒక్క తాటిపై ఒకరికొకరు వ్యూహాలకు ప్రతివ్యూహాలతో అందరి విద్యార్థులను సమానంగా ప్రగతి బాటలో నడిపించాలి. వారి ప్రగతిని ప్రదర్శించేలా అవకాశాలను ఏర్పరచాలి. అలా ఉపాధ్యాయులందరూ వృత్తి పరంగా ఎదగడానికి ప్రధానోపాధ్యాయుడు సహకరించిన, ఉపాధ్యాయులు ప్రతి విషయానికి పై అధికారులపై ఆధారపడకుండా స్వయంప్రతిపత్తిగా పని చేసే అవకాశం హెచ్చు.

## 5. అకాడమిక్ నాయకత్వానికే ప్రధాన ప్రాధాన్యం కావాలి

- అకడమిక్ నాయకత్వ పెంపుకు ప్రతి ఉపాధ్యాయుడు వివిధ కోర్సుల ద్వారా (MOOC) ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు తమతమ వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకునేటట్లు ప్రధానోపాధ్యాయుడు దిశా నిర్దేశం చేయాలి.
- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నాన్-అకడమిక్ అంశాలకు ఎటువంటి తావు ఇవ్వకుండా తరగతిగది నిర్వహణ, కావలసిన వ్యూహాలు, పిల్లల భాగస్వామ్యం పాఠ్యాంశ సమయంలో ఎలా పెంచాలి, ప్రశ్నించే శక్తిని, అవకాశాలను ఎలా ఏర్పరచాలి, వినూత్న పోకడతో పాఠ్యాంశ బోధన వంటి ప్రధాన అంశాలను ముఖ్యమైనవిగా పరిగణించాలి.
- పాఠశాలలో ఉపాధ్యాయ సంఖ్యతో నిమిత్తం లేకుండా వృత్తి సన్నద్ధత చాలా అవసరం. మరీ ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో పరిష్టమైన మరియు అనుభవాత్మక విద్యనందించడంలో ప్రధానంగా వ్యూహాలు రచించాలి. స్థానికంగా లభించే వస్తు సామగ్రితో బోధనోపకరణాలను సమకూర్చుకోవడం తద్వారా విలువైన బోధనా ప్రదర్శనను కనబరచడం వల్ల పిల్లలు తరగతి పట్ల ఎక్కువ ఆకర్షితులవుతారు. అందుకు ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులకు అభ్యాసకుల కేంద్రీకృత బోధనాభ్యసన పద్ధతులు పాటించేటట్లు మార్గదర్శనం చేయాలి.

## 6. వివిధ అకడమిక్ వ్యూహాలతో ఉపాధ్యాయుల భాగస్వామ్యం

బహుళ తరగతి, బహుళ విద్యార్థి స్థాయి మరియు బహుళ భాషల నేపథ్య స్థాయి తరగతులు నిర్వహించడానికి "పీర్ ఎడ్యుకేషన్", "రీడింగ్ బడ్డీస్" ప్రాజెక్ట్ పనులు, క్షేత్ర పరిశీలనలు మరియు స్థానికతను జోడించి వాస్తవ తరగతి నిర్వహణకు మొగ్గు చూపాలి. ప్రింట్ రిచ్ వాతావరణంతో చదవడం, వ్రాయడం మరియు కథలు చెప్పడం, పిల్లలతో చెప్పించడం మరియు వినడం, మాట్లాడడం, చదవడం మరియు వ్రాయడం అనే అంశాలపై దృష్టి సారించాలి. డిజిటల్ తరగతుల ద్వారా ఉపాధ్యాయులందరూ కలసికట్టుగా పాఠ్యాంశాలే కాకుండా ఇతర జీవన నైపుణ్య మరియు అదనపు విజ్ఞాన విషయాలను పిల్లలకు అందేలా ఉపాధ్యాయులు భాగస్వామ్యాన్ని కనబరచాలి.

## 7. పాఠశాల స్వయంప్రతిపత్తి (School Autonomous)

పాఠశాలకు తగిన స్వయంప్రతిపత్తిని కలిగి ఉండాలి. అనగా పాఠశాల ప్రగతి వార్షిక ప్రణాళిక తయారీ మరియు వివిధ పాత్రధారులు-వారి బాధ్యతలను ముందే నిర్దేశించి వారు తప్పక పాఠశాల నిర్వహణలో పాల్గొనేలా మరియు కలసికట్టుగా నిర్ణయాలు తీసుకునేలా స్వయంప్రత్తిని కృషి ద్వారా నిరూపించాలి.

- **పాఠశాల స్వయంప్రతిపత్తి (స్కూల్ అటానమస్)**: అనగా పాఠశాల వారీ పాఠశాల యాజమాన్యాన్ని మరియు అకడమిక్ ప్రోగ్రెస్ కు సంబంధించి నిర్ణయించుకోవడంలో వారే ముఖ్యులు. ఎందుకనగా పాఠశాల పరిస్థితి, విద్యార్థుల సంఖ్య, వివిధ నేపథ్యాలు, తరగతి బోధనా వ్యూహాలు, కావలసిన బోధనాభ్యసన సామగ్రి, క్షేత్ర సందర్శన, సమకూర్చుకోవాల్సిన విద్యా వనరులు, స్కూల్ కాంప్లెక్సుతో సంప్రదింపులు లేదా డైట్ సహకారం కోరడం వంటి పాఠశాల అభివృద్ధిలో అకడమిక్ ప్రగతికి పాఠశాల ప్రధాన భూమికగా స్వయంప్రతిపత్తితో ముందుకుసాగాలి. పాఠశాల యాజమాన్యక మిటీ సాయాన్ని తప్పక తీసుకొని పాఠశాల వాతావరణాన్ని ప్రకాశవంతం చేసుకోవచ్చు.
- ఉదాహరణకు మెదక్ జిల్లాలో యెన్.జి. హుక్రాన గ్రామ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల అభివృద్ధికి-పిల్లల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. పిల్లల చదువును మానిటర్ చేయడం, ఎవరైనా పిల్లలు వెనుకబడి ఉంటే వాలంటీర్ల సహకారం, అకడమిక్ ప్రగతిని అజమాయిషీ చేయడం మరియు మధ్యాహ్న భోజన నిర్వహణలో సహకరించడం వంటి ప్రతి విషయంలోనూ ప్రధాన పాత్ర నిర్వహిస్తూ పాఠశాల ప్రగతికి వెన్నంటి ఉన్నామని రుజువు చేస్తున్నారు.

**7 1.సమాజంలో విద్య పట్ల అవగాహన:**

పాఠశాల తప్పనిసరిగా గ్రామాల్లో పిల్లల విద్య పట్ల చైతన్య యాత్రలు నిర్వహించి నిరక్షరాస్యులైన తలిదండ్రులకు ఒక అవగాహన కలిగించడం, తద్వారా పిల్లలు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యేలా ప్రయత్నించాలి.

తలిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు మరియు గ్రామ పంచాయతీ కూడా పాఠశాల అభివృద్ధిలో పాల్గొనేలా సమావేశాలు నిర్వహించి వారి పిలల్లకు బడి పట్ల మరియు పిల్లల బాగోగుల పట్ల అవగాహన కల్గించాలి. చదువు, రక్షణ, హక్కులు మరియు బాధ్యతలను గురించి అవగాన కల్గించాలి. అందుకు ఉపాధ్యాయులు తప్పక చొరవ తీసుకోవాలి. తద్వారా కమ్యూనిటీతో పటిష్టమైన సంబంధాలను ఏర్పరచుకోవడాని కివెసులుబాటు కలుగుతుంది

## 8. అధ్యయనం-విశ్లేషణ

ప్రతి తరగతి మరియు ప్రతి విద్యార్థి ప్రగతి పట్ల మరియు పాఠశాల ప్రగతి పట్ల జట్టుగా ఉపాధ్యాయులు నిరంతర విశ్లేషణ చేస్తూ తదనుగుణమైన వ్యూహాలతో పిల్లల ప్రగతి పునరుజ్జీవింప చేయడానికి కృషి చేయాలి. పాఠశాల ప్రగతి అందరిదీయనే భావనతో పాఠశాల నిర్వహణ జరగాలి. విశ్లేషణ అనేది భవిష్యత్తు కార్యాచరణకు పునాది మరియు కొత్త విషయాల అవగాహనకు మరియు కొత్త వ్యూహాలు అలవర్చుకోవడానికి దోహదపడుతుంది.

## 9. ముగింపు

పాఠశాల నాయకత్వ వికేంద్రీకరణ అనేది ఆ పాఠశాల స్వయంప్రతిపత్తిని నిరూపిస్తుంది. అనగా బాధ్యతలు పంచుకోవడం మరియు బాధ్యతగా నిర్వహణలో ఒకరికొకరు సాయం చేసుకుంటూ చక్కని స్నేహపూరిత వాతావరణాన్ని రుజువు చేయడం అనేది ప్రధాన అంశంగా చెప్పవచ్చు. ముఖ్యంగా అకడమిక్ మరియు పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు ఒక్కరే కాకుండా ఉపాధ్యాయులు అందరు నాయకత్వాన్ని కలిగి ఇటు అకడమిక్ విషయాలు మరియు అభివృద్ధి అంశాలు సమతుల్యం చేసుకుంటూ పాఠశాల మరియు పాఠశాల యాజమాన్య కమిటీతో భాగస్వామ్యంతో పని చేయాలి. అనగా పాఠశాల నాణ్యతను సాధించడంలో పటిష్ట పరిణామ క్రమాన్ని సాధించడానికి అందరు కలసికట్టుగా నడుంకట్టి కృషి చేయాలి.

నాయకత్వ వికేంద్రీకరణలో అనేక అధ్యయనాలు అనేక సూత్రాలను అందించించాయి. ముఖ్యమైనవి ఏమనగా నాయకుడు తన అధికారాన్ని తన తోటివారికి లేదా క్రింది స్థాయి సిబ్బందికి పంచడం మరియు ఆ బాధ్యతలను ఫలప్రదంగా నిర్వహించడానికి తన మార్గదర్శకత్వాన్ని అందించడం. ఒకవేళ తప్పులు దొర్లినా నాయకుడు బాధ్యత వహించడం.తద్వారా నాయకుడు వెన్నంటి తన

అనుభవాన్ని, జ్ఞానాన్ని మరియు తన వ్యూహాలను పంచుకుంటూ తన తోటి ఉపాధ్యాయులను ఆరితేరిన అకడమిక్ నాయకులుగా తీర్చిదిద్దడం, తద్వారా పాఠశాలను సుస్థిర వాతావరణంలో నడిపించడం. నాయకుడు పాఠశాల నుండి మరొక ప్రాంతానికి తరలివెళ్లినా తన జాడలు మరియు మార్గదర్శకాలు ఇతర సిబ్బందికి స్ఫూర్తిని నింపేలా ప్రస్ఫుటించాలి. అపుడే నాయకత్వ వికేంద్రీకరణ అనేది సత్ఫలితాలను అందిస్తుంది. ఇది పిల్లలకు ఒక నాయకత్వ ఉదాహరణను అందించినట్లవుతుంది మరియు భావితరాలకు ఒక బాసటగా నిలుస్తుందని చెప్పవచ్చు.

**10. మదింపు**

1. పాఠశాల నిర్వహణలో అధికార వికేంద్రీకరణ అంటే ఏమిటి? దానివల్ల పాఠశాలకు లభించే మూడు లాభాలు తెలపండి.
2. పాఠశాల యాజమాన్య కమిటీ అనగా ఎవరు? వారు పాఠశాల అభివృద్ధికి ఎలా ఉపయోగపడతారు?
3. పాఠశాల స్వయంప్రతిపత్తి (స్కూల్ అటానమస్) అంటే ఏమిటి? దానిని ఎలా సాధించవచ్చు?

## రిఫరెన్సులు


1. Decentralisation and Effective School Leadership Expectation versus RealityCecep Somantri School of Education, The University of Nottingham, United Kingdom (UK),
2. NCSL School Leadership Development Module
3. Quality Education& de-centralised school Leadership-Save the Children & NIEPA
4. Decentralised management of Education in India-Krishna Kant Tripathi & Anjali Bajpai
5. Decentralization of education: why, when, what and how: N.McGinn and T.Welsha
6. Field experience of Sree Nagesh Malladi, Manager, Education (South India), Save the Children
7. Decentralisation and Effective School Leadership Expectation versus Reality by Cecep Somantri